

జిల్లా స్థాయి చిత్రలేఖనం విజేత మల్లీశ్వరి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని కొత్త బోయినపల్లి ఎస్‌జెఎస్‌ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అన్నమయ్య జిల్లా స్థాయిలో చిత్రలేఖంలో ప్రథమ స్థానంలో విజయం సాధించడంపై ప్రధానోపాధ్యాయులు భారతి హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి చదువుతున్న పి.మల్లీశ్వరి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అమ్మకు వందనం విభాగంలో బోయినపల్లిలో జరిగిన క్లస్టర్ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. బుధవారం రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రహ్మణ్యం ప్రశంస పత్రాన్ని మల్లీశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా మల్లీశ్వరిని చిత్రలేఖనం ఉపాధ్యాయులు దార్ల శ్రీనివాసులు ఆచారితో పాటు ఉపాధ్యాయులు ఓబులేసు, పి.జనార్ధన్, బి.శేషగిరి, ఎస్.వి. రామరాజు, ఎ.శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్ రావు, ఎం.చెన్న కేశవులు, పి.విజయ బాస్కర్, శ్రీరాములు, అనిల్ కుమార్, రాజయ్య, అమరావతి, ప్రణవి, సువర్ణ సుందరి, ప్రశాంత్ అభినందించారు.



కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేస్తున్న కార్మికులు

సార్వత్రిక సమ్మె సక్సెస్

- నిరసనలు, ర్యాలీలు, ఆందోళనల హోరు
- కార్మిక సంఘాల నిరసనలకు సంఘీభావ వెల్లువ

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలకు నిరసనగా ప్రజా సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదమైంది. జిల్లా వ్యాప్తంగా కార్మిక, వామపక్ష ప్రజాసంఘాలైన సిఐటియు, ఎఐటియుసి, ఎఫ్‌టియు బుధవారం పెద్దఎత్తున కడప, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. కడప, అన్నమయ్య జిల్లాల్లోని 13 నియోజకవర్గ కేంద్రాల పరిధిలోని 66 మండలాల్లో భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు, మానవహారాలతో కేంద్రం కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనే నినాదాల్ని హోరెత్తించాయి. కార్మికుల, కర్షక, స్కీమ్‌వర్కర్ల న్యాయమైన ఆకాంక్షలకు బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, బ్యాంకు, ఉపాధ్యాయ, మున్సిపల్, అంగన్వాడీ, భవన నిర్మాణ రంగ, జిల్లా చిత్రకారుల సంఘం తదితర ఉద్యోగ సంఘాలతో కలిసి సామాన్య ప్రజా నీకం స్వచ్ఛందంగా రోడ్డెక్కడం గమనార్హం.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో సార్వత్రిక సమ్మె జయప్రదమైంది. కేంద్రంలోని బిజెపి సర్కారు తెచ్చిన పారిశ్రామిక, వ్యవసాయ వినాశకర చట్టాలను రద్దు చేయాలని కోరుతూ బుధవారం సిఐటియు, ఎఐటియు, ఎఫ్‌టియు తదితర వామపక్ష కార్మిక, కర్షక సంఘాలు, కేంద్రంలోని కార్మిక సంఘాలు సంయుక్త పిలుపుమేరకు తలపెట్టిన సార్వత్రికసమ్మె భారీ నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, నినాదాలతో హోరెత్తింది. కడప, అన్నమయ్య జిల్లాలోని 13 నియోజకవర్గాల పరిధిలోని 66 మండలాల్లో పెద్దఎత్తున నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు, ఆందోళనలు చేపట్టాయి. కడప నగరంలో కోటిరెడ్డి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్ రోడ్స్, పొట్టిశ్రీరాములు సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా కోటిరెడ్డి సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీలు నిర్వహించారు. కేంద్రం తెచ్చిన పారిశ్రామిక వినాశకర చట్టాలను ఉపసంహరించుకోవాలని నినదించారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీమా బిల్లుల ప్రవేశపెట్టే ఆలోచనను విరమించుకోవాలని ముందుకు సాగింది. పనిగంటల పెంపు, స్కీమ్ వర్కర్లకు రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలోని బద్వేల్, పోరుమామిళ్ల, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, బ్రహ్మంగారిమఠం, ఓబులవారిపల్లి, వేంపల్లి, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు, మదనపల్లి, పీలేరు, తదితర ప్రాంతాల్లో నిరసనలతో హోంత్తించారు. కడపలో లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ భారీ ర్యాలీలతో హోరెత్తించారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట పట్టణాలలో లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ పెద్దఎత్తున మానవహారం, ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. ఏదేమైనా కేంద్రంలోని కార్మిక సంఘాలు తల పెట్టిన నిరసనలకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగ సంఘాల నుంచి పెద్దఎత్తున సంఘీ భావం వెల్లువెత్తడం గమనార్హం. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి సర్కారు, కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.



మదనపల్లె : సమ్మె ర్యాలీలో పాల్గొన్న కార్మికులు

లేబర్ కోడ్స్ రద్దుకై కదం తొక్కిన కార్మిక లోకం

రాయచోటి అర్బన్: లేబర్ కోడ్స్‌రద్దుతో పాటు పలు సమస్యల పరిష్కారం కోసం రాయచోటిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. లేబర్ కోడ్స్ రద్దు డిమాండ్‌తో దేశవ్యాప్తంగా 11 కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన సమ్మెలో భాగంగా రాయచోటిలో కార్మికులు కదం తొక్కారు. ముందుగా అంగన్వాడీ ఆశ, గ్రామ పంచాయతీ, మున్సిపల్, హమాలీ, బీడీ, విద్యుత్ సమగ్ర శిక్ష కార్మిక ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని మాసాపేట నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. దాదాపు 400 మంది కార్మికులు కోలాటం, నృత్యం, డప్పు, ప్రదర్శనలతో కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. లేబర్ కోడ్స్ అమలు చేస్తున్న బిజెపి, టిడిపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పిడికిలి బిగించి నినాదాలు చేశారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట రెండు గంటల పాటు బైఠాయించి కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు ఖండిస్తూ ధర్నా చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయడం అంటే భారత రాజ్యాంగం మీద బిజెపి చేస్తున్న దాడిగా పరిగణించాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కార్మిక కర్షకుల సంఘటితమై దీర్ఘ కాలిక పోరాటాలు చేయాలన్నారు. అంగన్వాడీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఐక్య పోరాటాలతో పాలకుల మెడలు వంచినప్పుడే కార్మిక చట్టాలు పున రుద్ధరణ సాధ్యం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్, ఆశా, గ్రామ పంచాయతీ, యానిమ యస్ నాయకులు గ్రామ పంచాయతీ, బీడీ కార్మికులు, అంగన్వాడీ యూనియన్, సమగ్ర శిక్షతో పాటు పలు యూనియన్ల నేతలు దేవరాయలు రమణ, రమణ, చెన్న య్యశ్వర్, శంకర్,ఆంజనేయులు, రమాదేవి సునంద, నసీబ్ జాన్, రవి, ఖాదర్, అలీ, నరసింహ, బంగారుపాప సిద్దమ్మ సుమలత తో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. **ఎఐటియుసి ఆధ్వర్యంలో...** ప్రభుత్వ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నేతలు సాంబశివ, శ్రీనివాసులు పాల్గొన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ ఆధ్వర్యంలో ఆ పార్టీ అనుబంధ యూనియన్ల కార్మికులు పట్టణంలో నిరసన ప్రదర్శను నిర్వహించారు. **రాయచోటి: ఎల్ఐసి ఆధ్వర్యంలో...** ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాయచోటి డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యుఐ నాయకులు చక్రవర్తి, పవన్, వాషిమాక్రమ్, క్లాస్1 ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు కె.వేణుగోపాల్ రాజు, రామకృష్ణంరాజు, యూనియన్ నేతలు ఆదినారాయణరెడ్డి, విశ్వనాథ, వై కళ్యాణ్, టి. కళ్యాణ్, గిరిధర్, దొరబాబు, సువర్ణ, జానకిరామ్, వైష్ణవి, పావని, జయరాం, దేవిక, విజయకుమార్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లెలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ, అంగన్వాడీ, ఆశ వర్కర్స్, హమాలీ వర్కర్స్, పంచాయతీ వర్కర్స్, ఎలక్ట్రిసిటీ, బిఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్ రంగంలోని తదితర కార్మికులు, ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కదం తొక్కారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉన్న లేబర్ కోడ్లను ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు చట్టాన్ని రద్దుచేసి, సమ్మె హక్కును కాలరాస్తూ యజమానులకు అనుకూలమైన చట్టాన్ని కల్పించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోందని, ఇది చాలా దారుణమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు రాణెమ్మ, రెడ్డిరాణి, మధురవాణి, సిఐటియు నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రామకృష్ణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జయమ్మ, సవిత, పంచాయతీ వర్కర్స్ నాయకులు గోపాల్, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు నారాయణ, ఐటియుసి నాయకులు కృష్ణమూర్తి, అధిక సంఖ్యలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్స్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. సమ్మెకు అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించారు. శాంతి ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. **రాజంపేట అర్బన్ :** సిఐటియు,ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి భారీ ఎత్తున కార్మికులతో కలిసి పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. పాత బస్టాండ్ కూడలిలో మానవహారంగా నిలబడి కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గాలి చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్, మున్సిపల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి పి.వి.రమణ, అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఈశ్వరమ్మ, నాయకులు వెంకటయ్య, నరసింహులు, పరమేశ్వర్ సుబ్రహ్మణ్యం, రమణ, దస్తగిరి, ఆక్సిస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సి.శేఖర్, చలపతి, శివ, ఓబయ్య, ప్రసాద్, లక్ష్మీదేవి, విజయమ్మ, అమరావతి, శంకర్, పెంచలయ్య, లక్ష్మీశరెడ్డి, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య పాల్గొన్నారు. **పీలేరు:** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య, సిపిఎం, సిపిఐ నాయకులు వెంకట్రాం, శ్రీనివాసులు, నరసింహులు, సిఐటియు, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బీవీ రమణ, వెంకటరమణ, చిట్టెమ్మ, సరోజమ్మ, సుబ్బలక్ష్మి, రాజేశ్వరి, అశోక్, ధన భాగ్య, ప్రతాపరెడ్డి, శాంతకుమారి పాల్గొన్నారు. ఎల్ఐసి బ్రాంచ్ ఉద్యోగులు, ఏజెంట్లు కూడా సమ్మెలోకి దిగారు. కార్యక్రమంలో ఎఐఐఇఎ పీలేరు ఎల్ఐసి బ్రాంచ్ అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శులు మోహన్, రఘురాం, అమృత రాజు, మల్లికార్జున, నాగేశ్వరరావు, సోము, సుధాకర్, ఏజెంట్ల లీడర్లు మధు, డిసిఎస్, చంద్రా రెడ్డి, శంకరయ్య, ఆదినారాయణ, దాము పాల్గొన్నారు. **కలకడ :** సిఐటియు జిల్లా కోశాధికారి మల్లికుంట్ల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక పోలీస్ స్టేషన్ ముందర సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల సిఐటియు సభ్యులు, పంచాయతీ కార్మికులు, స్వచ్ఛ భారత్ కార్మికులు, సాయిబాబ, వీరాంజనేయులు, విజయకుమార్, రామచంద్ర, అమరావతి, శ్యామల, కరిముల్లా, వెలుగు రెడ్డప్ప, పాల్గొన్నారు. **నిమ్మనపల్లె:** మండలంలో నిర్వహించిన కార్మికుల సమ్మె హోరు జోరుగా జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలు, సంఘమిత్రలు కలిసి సిఐటియు యూనియన్ సభ్యులు, విఐ జిల్లా అధ్యక్షులు ఎస్.రాణి ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ర్యాలీ నిర్వహించి ఎంపిడిఒ రమేష బాబుకుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో అకీరున్నీసా, దేవల్లి, అనురాధ, రెడ్డిరాణి, గౌతమి, రమాదేవి, సాదియా రేష్మ జయకృష్ణ పాల్గొన్నారు. **రామాపురం :** అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలివరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి తమ కోర్కెల సాధన కోసం నినాదాలు చేశారు. **బి.కొత్తకోట :** సిఐటియు అనుబంధ సంస్థలు మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఐటి యుసి అనుబంధసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట సార్వత్రిక సమ్మె, ధర్నా నిర్వహించారు. **నందలూరు :** సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి దేవి, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని వర్కర్స్, ఆశ వర్కర్స్, విఆర్ఎలు, ఆటో కార్మికులు పాల్గొన్నారు. **గుర్రంకొండ :** సిఐటియు, ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మానవహారం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, రమణారెడ్డి పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి టోల్గేట్ వరకు, ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జి.పద్మ, దుర్గా, శిరీష, లీలావతి, మైథిలి, ఈశ్వరమ్మ, నిర్మల, సుజాత, జై.కుమారి, లేబాకు కుమారి, హేమంతు, అంకయ్య, కుమార్‌రాజా, పి.మురళి, చైతన్య, దార్ల రాజశేఖర్, పాండు, సరోజ, నిర్మల పాల్గొన్నారు.



రైల్వేకోడూరు : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

టిడిపి, వైసిపికి సుపరిపాలన అర్థం తెలియదు

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



తులసిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి

సుపరి పాలనకు కాంగ్రెస్ చిరునామా అని వైసిపి, టిడిపిలకు సుపరిపాలన అంటే అర్థం కూడా తెలియదని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలకు పేర్లు మార్చి కొన్నిటిని కొనసాగించడం, కొన్నిటిని రద్దు చేయడం తప్ప వైసిపి, టిడిపి ప్రభుత్వాలు కొత్తగా చేసిందేమీ లేదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 6 శాతం, బిసిలకు 25 శాతం, ముస్లిం మైనారిటీలకు 4 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిందని పేర్కొన్నారు. 1975లోనే దారిద్ర్య నిర్మూలన కోసం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రారంభించారని చెప్పారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పంట రుణాలు, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ, వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ, సున్నా వడ్డీ రుణాలు తదితర పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రారంభించి అమలు చేశాయని పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించి ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా చేశాయని పేర్కొన్నారు. తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా సుజల స్రవంతి, వెలిగొండ, పులిచింతల, పోలవరం తదితర ప్రాజెక్టులలో సింహ భాగం పనులు కాంగ్రెస్ పాలనలో జరిగాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం, విశాఖ, కృష్ణపట్నం తదితర నౌకాశ్రయాలు, శ్రీసిటీ, తదితర పారిశ్రామిక, సాంకేతిక సంస్థలు కాంగ్రెస్ పాలనలో వచ్చాయని పేర్కొన్నారు. సుపరి పాలన కావాలంటే కాంగ్రెస్ పాలన రావాలని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లా బకాస్, రఫీ, చెన్న కృష్ణ, బుల్లెట్ బాషా, రమణమ్మ, స్వనజా రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, డాక్టర్ రమణ, చక్రి, రవి శంకర్ రావు, సాంబ శివారెడ్డి, ఉత్తన్న, వెంకటేశ్, నాగరాజు, బాబా, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'మహతి'పై చర్యలు తీసుకోవాలి

నల్ల రిబ్బన్లతో ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన


ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మహతి ఫార్మసి కళాశాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని జ్యోతి రావు పూలే విగ్రహం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహతి ఫార్మసి కళాశాలలో విద్యార్థులకు ఫీజు వేధింపుల నుండి రక్షణ కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. అధికారులు కళ్ళు, చెవులు ఉండి కూడా ఏమి చూసి చూడనట్లు ఉండడం దారుణమన్నారు. మహతి కళాశాల యాజమాన్యంపై ఫీజు వేధింపులపై విచారణ జరిపించి వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అధికారులు వారం రోజులు గడుస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కళాశాలకు ఇచ్చిన అటానమస్ హోదా, నాక్ ఏ గ్రేడ్‌పై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు మహతి ఫార్మసి కళాశాల వైపు చూడలేదంటే నిర్లక్ష్యమా..? లేక ముడుపులు తీసుకొని అమ్ముడుపోయారా..? రాజకీయ ఒత్తిడిలకు లొంగిపోయారా..? అనేది పట్టణంలో పెద్ద చర్చనీయంశంగా మారిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అంటే అధికారులకు అంత చులకనా, పేద పిల్లలంటే లెక్కలేని పరిస్థితి నెలకొందన్నారు. జెఎన్‌టియు అధికారులు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ కానీ ఎందుకు ఆ కళాశాలలో జరిగిన పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ఎందుకు నిగ్గు తేల్చలేదో చెప్పాలన్నారు. జిల్లాలో ఏ చిన్న విషయం జరిగినా స్పందించే కలెక్టర్ మహతి ఫార్మసి కళాశాలకు చెందిన ఒక విద్యార్థిని, యాజమాన్యం ఫీజు వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పినా నేటికీ ఆ కళాశాలపై కలెక్టర్ స్పందించి ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జిల్లాలో ఉన్న విద్యార్థుల సమస్యల పట్ల, ఫీజుల వేధింపులు పట్ల, ఈ జిల్లా అధికారులు పట్టదా..? అని నిలదీశారు. అధికారుల్లో చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మహతి కళాశాలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆఫ్రిద్, జిల్లా కమిటీ సభ్యులు జయబాబు, సమీర్, నాని, బన్నీ పాల్గొన్నారు.



నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గరుడ వాహనంపై విహరించిన సౌమ్యనాథుడు



ప్రజాశక్తి-నందలూరు: శ్రీసౌమ్య నాథస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి సౌమ్య నాథ స్వామి శ్రీమహావిష్ణువు అలంకారంలో గరుడ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలం కరణలో శ్రీవారు గరుడవాహనంపై గ్రామోత్సవానికి బయలు దేరిన సౌమ్యనాథుడు ఆలయ ప్రాకారంలో ప్రదక్షణగా వెళ్లి అనం తరం దిగువ వీధి, పేటగడ్డ, బస్టాండ్ మీదుగా అరవపల్లి వరకు సాగింది. అరవపల్లిలో శ్రీ ముత్తు మారెమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విడిధిలో ఉదయదారులు కుర్ర మణి యాదవ్, ప్రభావతి దంపతులను మంగళవాయిద్యాలతో ఆహ్వానించి పూజలు జరి పించారు. అరవపల్లిలోని రైల్వేకాలనీ, మరికొన్ని వీధుల్లో గ్రామో త్సవంగా వెళ్ళి నందలూరు బ్రాహ్మణ వీధికి చేరుకున్నారు. బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రత్యేకమైన గరుడసేవ తిలకిం చేందుకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఉదయం పుష్పాలంకరణ ప్రియుడైన శ్రీ సౌమ్యనాథ స్వామి మోహిని అలంకా రంలో శేషవాహనంపై మాడవీధులలో ఊరేగారు. గురువారం ఉదయం శ్రీ సౌమ్యనాథ స్వామి ఉదయం సూర్యప్రభ, రాత్రికి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న

ప్రజాశక్తి-వాల్మీకిపురం: అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని పట్టణం లోని బజారువీధికి చెందిన గిరిబాబు అన్నారు. బుధవారం తన కుమార్తె సాయిప్రజ్వ పుట్టిన రోజును పురస్కరించుకొని స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవమాసాలు మోసి, కని, పెంచిన తల్లిదండ్రులను వయస్సు మళ్లిన తరువాత అనాధలుగా ఆశ్రమాల్లో వదిలేయడం బాధాకరమన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదం డ్రులను ప్రేమగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మంజుల, దాత కుటుంబ సభ్యులు రజిత పాల్గొన్నారు.

వెబ్ ఆప్షన్స్ నమోదుకు అవకాశం

ప్రజాశక్తి-రాయచోటి

రెండేళ్ల డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డిఇఐఇడి) కోర్సుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు డైట్‌లో సీటు పొందడానికి ఆన్‌లైన్ వెబ్ ఆధారంగా ఆప్షన్స్ ఇచ్చుకునేందుకు ఈనెల 9 నుండి 12 వరకు అవకాశం కల్పించామని ప్రిన్సిపల్ ఎం.ఆర్.ఎస్.అజయ్ కుమార్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని డైట్ విద్యా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకున్న వారికి సీట్‌లను కేటాయించి ఈనెల 17 నుంచి 22 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేసన్ చేస్తారన్నారు. 25 నుంచి డైట్‌లో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రాయచోటి డైట్‌లో తెలుగు మీడియంలో 50, ఆంగ్ల మాధ్యమం నందు 50, ఉర్దూ మాధ్యమం నందు 50 సీట్లు ఉన్నాయన్నారు. డిఇఇ సెట్‌లో సాధించిన మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా రెండేళ్ల డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారని చెప్పారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థల ఎంపిక వంటి పూర్తి సమాచారం కోసం రాయచోటి డైట్‌లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. ఇతర వివరాల కోసం డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డిని సెల్ నెంబర్ 9440246825లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, డైట్ లెక్చరర్స్ వై.సి. రెడ్డిప్ప రెడ్డి, తిరుపతి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నెల కొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ మనోహరరాజు తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించి, అక్కడ నెలకొన్న సమస్యలను మెడికల్ ఆఫీసర్ రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణంలో రోడ్డు, బోరుమోటరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నట్లు చెప్పడంతో స్పందించిన ఎంపిడిఒ ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద రూ.3లక్షలతో రోడ్డు మంజూరైందని, త్వరలోనే రోడ్డు వేయిస్తామని తెలిపారు. బోరుమోటరుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. త్వరలోనే డ్రైనేజీ సమస్యను సైతం పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతికి 'గడికోట' నివాళులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ : మండలంలోని గొర్లముదివేడు గ్రామం బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సుబ్బారెడ్డి భౌతిక కాయాన్ని బుధవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మూల్యాంకన రెమ్యూనరేషన్ చెల్లించాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి- రాయచోటి అర్బన్ : పదవ తరగతి పరీక్షల నిర్వహణ మూల్యాంకనంకు సంబంధించిన రెమ్యూనరేషన్‌లను వెంటనే చెల్లించాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ జాబిర్, సెక్రటరీ జనరల్ గఫార్‌ఖాన్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ఫ్యాప్టో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మలుపు లాంటి 10వ తరగతి పరీక్షలను ఎటు వంటి లోటుపాట్లు లేకుండా, ఎన్నో ఒత్తిళ్ల మధ్య సక్రమంగా నిర్వ హించి, పేపర్లు దిద్ది మార్కులు వేసిన వారికి చెల్లించవలసిన పారితోషికాన్ని సకాలంలో చెల్లించకపోవడం అన్యాయమన్నారు. డిఇఒ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు సంవత్సరాలుగా అరకొరగా చెల్లింపులు చేయడం ద్వారా లక్షలాది రుపాయలు ఉపాధ్యాయులకు పరీక్షల విభాగం బకాయి పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని పదేపదే అధికారులకు మొరపెట్టుకున్నా చెల్లించకపోవడం దారుణమన్నారు. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించడంలో నిర్లక్ష్యం ఎందుకని వారు అధికారులను ప్రశ్నించారు. వారం రోజుల్లో రెమ్యూనరేషన్ చెల్లించకపోతే డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశం అనంతరం డిఇఒ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కో-చైర్మన్లు హరిబాబు, శివారెడ్డి, ఇలియాస్, రవిశంకర్, కోశాధికారి జఫరుద్దీన్, రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫాప్టో జిల్లా చైర్మన్ జాబీర్



ఎన్‌హెచ్‌ఎస్ అధికారులతో మాట్లాడుతున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

ప్రజాశకి-లక్కిరెడ్డిపల్లి

మండల పరిధిలోని జాతీయ రహదారికి రోడ్డు ఇరువైపులా ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం జరిగేటట్టు చూస్తామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని ఇల్లు కోల్పోయిన వారితో కలిసి ఎన్‌హెచ్‌ఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్‌ఎస్ అధికారులు ఇచ్చిన కొలతల కన్నా ఎక్కువగా ఇళ్లను కూలగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి నష్ట పరిహారం తగినంత ఇవ్వలేదని ఇచ్చిన కొలతలు కన్నా ఎక్కువ పగలగొట్టారని నిర్వాసితులు వాపోయారు. ఇంకా కొంతమంది ఇంతవరకు పరిహారం అందడం లేదని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు దీనికి ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇంకా ఎవరెవరికి పరిహారం అందలేదో వారికి పరిహారం అందేటట్లు చూస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి యనమల మదనమోహన్, టిడిపి యువ నాయకులు ఆరిఫ్, డాక్టర్ షఫీ నాయక్, కొండూరు వెంకటరామరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువ ఇంజినీరు మృతి

ప్రజాశక్తి-పుల్లంపేట



శివ (ఫైల్ ఫొటో)

మండలంలోని దొడ్లోపల్లి గ్రామ సర్పంచ్ పూండ్ల మణి పెద్ద కుమారుడు యువ ఇంజినీర్ శివ(31) హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందారు. సాఫ్ట్ వేర్ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న శివకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. గురువారం ఉదయం 9గంటలకు అంత్య క్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి పలువురు వైసిపి నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గౌరవ అధ్యక్షులుగా నాగూర్‌వలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి ఆర్‌టిసి 1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా టిడిపి నేత నాగూర్ వలిను నియమిస్తూ బుధవారం రాష్ట్ర అధినాయకత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఎపిపిటిడిలో తనకు సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నిస్వార్థంగా సేవలందించడంతో తగిన గుర్తింపు లభించిందని అన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సహకారంతో బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు తెలిపారు.ఆర్‌టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అలుపెరుగని కృషి చేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు ఆర్‌టిసికి, పార్టీకి మంచిపేరు తీసుకొస్తానని స్పష్టం చేశారు. తనను ఎపిపిటిడి మదనపల్లి 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా ఎంపిక చేసిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్‌వి.కుమార్, మదనపల్లె 1,2 డిపో నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ నాగూర్ వలి 11న జరిగే ఎంప్లాయిస్ యూనియన్ 74 ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.



యువకుల ఆచూకీ కోసం పవన్‌కు విన్నవిస్తున్న పూజారి గిరిజ

యువకుల ఆచూకీ కోసం పవన్‌కు వినతి


ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జీవనోపాధి నిమిత్తం థాయిలాండ్ దేశానికి వెళ్లి అదృశ్యమైన ముగ్గురు యువకుల ఆచూకీ కనిపెట్టి వారిని కుటుంబాలకు అప్పగించాలని టిడిపి రాజంపేట పార్లమెంటు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి పూజారి గిరిజ బుధవారం విజయవాడలో డిసిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసి ఆయనకు వివరాలు తెలియజేశారు. రాజంపేట ఎవిఐ నగర్‌కు చెందిన యువకుడు, ఇసుక పల్లెకు చెందిన యువకుడితో పాటు కడప నగరానికి చెందిన మరొక యువకుడు తో పాటు విజయనగరంలో ముగ్గురు, విశాఖపట్నంలో ముగ్గురు, హైదరాబాదులో ముగ్గురు యువకులు జీవనోపాధి కోసం థాయిలాండ్ వెళ్లి మూడు నెలలుగా వారి ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని పవన్‌కు వివరించారు. వెంటనే స్పందించిన డిసిఎం విషయాన్ని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు గిరిజ తెలిపారు. టిడిపి నాయకులు బత్యాల చెంగల రాయుడు, సాయి లోకేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు, యనమల భాస్కర్ దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని కోరగా వారు భారత ఎంబసీకి అదృశ్యమైన వారి పూర్తి వివరాలు తెలియజేసినట్లు గిరిజ తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని డిబిఎన్‌పల్లెలో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి పాలనకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన ప్రజా సంక్షేమమే మా బాధ్యతగా భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన కోసం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. సిఎం చేపట్టబోయే ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తామని తెలిపారు. 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో అమరావతి మొదటి స్థానంలో నిలబడే దానికి ఇప్పటినుంచే అడుగులు పడుతున్నాయని తెలిపారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి రూరల్ అధ్యక్షుడు సుబ్బనరసయ్య నాయుడు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు బాపనయ్య నాయుడు, కొండయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, పోలి చెరువు ప్రెసిడెంట్ నాగేసేన్ నాగేశ్వర్ నాయుడు, మేడికొండ రవినాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిసేని దివాకర్ నాయుడు, టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, కామర్, వెంకటేశ్వర్ల నాయుడు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న జగన్‌మోహన్‌రాజు

సమగ్ర ప్రగతికి సమష్టిగా కృషి : ఎమ్మెల్యే



మండలంలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్

ప్రజాశక్తి- చిట్వేలి

మండల సమగ్ర ప్రగతికి సమష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో బుధవారం ఎంపిపి టంగుటూరి చంద్ర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాఉరు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర ఖాదిఅండ్ విలేజ్ ఇండస్ట్రీ చైర్మన్ కెకె చౌదరి పాల్గొన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసులు అన్ని శాఖలకు చెందిన అధికారుల దగ్గర ఉన్న సమాచారాన్ని శాఖల వారీగా ప్రజా ప్రతినిధులకు వివరించాలని తెలిపారు. సబ్సిడీతో ముడిపడి ఉన్న సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల్లో ప్రభుత్వం ఇచ్చే రాయితీలపైన ప్రజలకు ప్రజాప్రతినిధులు వివరించాలని విద్యుత్ అధికారులు కోరారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై అధికారుల ఎదుట ప్రజాప్రతినిధులు తీవ్రమైన నిరుత్సాహం వ్యక్తం చేశారు. సబ్సిడీతో రైతులకు వర్తించే పశుగ్రాసాన్ని రైతుల అవగాహన కల్పించి వారు వినియోగించుకునేలా చర్యలు తీసు కోవాలని సభ్యులు కోరారు. సమావేశానికి రెవిన్యూ శాఖ వారు హాజరు కాకపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం నుంచి వచ్చే పథకా లను లబ్ధిదారులందరికీ అందేలా కృషి చేయాలని అన్నారు. అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని పేర్కొ న్నారు. ప్రతి అధికారి పూర్తిస్థాయి సమాచారంతో రావాలని అలా లేని ఎడల సర్వసభ్య సమావేశానికి రావద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెకె చౌదరి మాట్లాడుతూ సమిష్టగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సోలార్ విద్యుత్ పై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి వారు వినియోగించుకునేలా ప్రజాప్రతినిధులు అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు కార్యక్రమంలో వైస్ ఎంపి పి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపిటిసిలు కిష్టయ్య యాదవ్ నాన బాలనాగార్జున, సర్పంచులు బాలు, రామానుజుల నాయుడు, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహ, రవికుమార్‌రాజు, సిఐ వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎంపిడిఒ రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఉదయం రెడ్డివారిపల్లె, ముష్టూరు గ్రామపంచాయతీలలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ప్రతిరోజు తమ పరిధిలోని ప్రతి ఇంటి నుంచి ఉదయాన్నే పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరించాలని, మురుగునీటి కాలువలనుశుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలోని ప్రజలకు శుద్ధమైన తాగునీరును అందించటానికి క్రమం తప్పకుండా మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్‌తో శుభ్రం చేయాలని ఆదేశించారు. కొన్ని గ్రామాలలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని, పంచాయతీ కార్యదర్శులు వెంటనే వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నుంచి సేకరించే చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించి వర్మీ కంపోస్ట్ ఎరు వును తయారు చేయాలన్నారు. డంపింగ్ యార్డులో తయారు చేసిన ఎరువును పూల తోటలు, పండ్ల తోటలు కలిగిన రైతులకు విక్రయించి పంచా యతీకి ఆదాయాన్ని సృష్టించాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ అక్ర మంగా లేకపోతే సంబంధించిన పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసు కుంటామని తెలిపారు. పారిశుధ్య కార్మికులు మురుగునీటి కాలువలను శుభ్రం చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని అన్ని పంచాయతీలలో వెంటనే మురుగునీటి కాలువలను శుభ్రం చేసి వ్యర్థ పదార్థాలను బయట ప్రాంతానికి తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వామ్యులు కావాలని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతలో, పారి శుధ్య నిర్వ హణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, రాజశేఖర్ నాయక్ పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ రమేష్‌బాబు

'మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్'ను విజయవంతం చేయాలి



బి.కొత్తకోట : మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణవేణి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) బి.కొత్తకోటలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ జూమ్ మీటింగ్ కూడా నిర్వహించబడు తుందన్నారు. ప్రతి పాఠశాలను 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలు ఏక్ పెడ్ మాకి నాం పర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు మొక్కలు అందజేయబడతాయని, విద్యార్థుల ద్వారా వాటిని పాఠశాలలో లేదా వారి ఇంటిదగ్గర నాటి నాలుగు సంవత్సరాలపాటు సంరక్షించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్ట్ అందజేయబడుతుందని తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులను, ప్రజాప్రతినిధులను, గ్రామ పెద్దలను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, తల్లికి వందనం వంటి అంశాలను తెలియజేయాలని తెలిపారు. ఆ వివరాలను లీప్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. 30 సెకండ్స్ నిడివిగల వీడియోను అప్లోడ్ చేయాలని, మూడు ఫోటోలను కూడా అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఎంఇఒ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించడం ధ్యేయంగా తల్లి పేరుపైన వాటిని సంరక్షించాలని తెలిపారు.విద్యార్థుల ప్రగతి గురించి హోలిస్టిక్ ప్రొగ్రెస్ కార్డ్స్ అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు. .ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర్, మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. **కలికిరి:** జడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను విజయ వంతం చేయాలని ఎంఇఒ కరీముల్లా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

పాల దిగుబడిని పెంచితేనే ఆర్థికాభివృద్ధి

-పశువైద్యాధికారి వెంకటముని నాయుడు

ప్రజాశక్తి-కలికిరి

పాల దిగుబడి పెంచితేనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పశు వైద్యాధికారి వెంకట ముని నాయుడు పేర్కొన్నారు. బుధవారం మర్రికుంటపల్లి రైతు సేవాకేంద్రంలో సర్పంచ్ రెడ్డిరామ్ ఆధ్వర్యంలో పశు గ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పశుగ్రాస జాతుల విశిష్టత గురించి వివరించారు. మొత్తం గడ్డి పెంపకం లో 25 శాతం పప్పు జాతి పశుగ్రాసలైన హెడ్జి లూసర్న్, సుబాబుల్, అవిసె, అలసంద మొదలైనవి కలిపి వాడటం వల్ల ఎక్కువ పాల ఉత్పత్తి రావడమే కాకుండా పశువులు ఆరోగ్యం గా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి ఏటా జులై 7 నుంచి 14 వరకు అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. పాడి రైతులు పచ్చిమేత, ఎండు గడ్డి తగు పాళ్లలో వాడుకుంటే లాభాల బాట పట్టవచ్చని అన్నారు. మర్రి కుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరాము మాట్లాడుతూ ప్రతి ఒక్క పాడిరైతు గడ్డి కత్తిరించే యంత్రాన్ని కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కలికిరి మండలం ఎంపిడిఒ పి. భానుమూర్తి రావు మాట్లాడుతూ నూరు శాతం రాయితీపై ఉపాధి హామి నిధులతో పశు గ్రాసాల సాగు చేయొచ్చునని రైతులకి సూచించారు. స్థానిక ఎంపిటిసి వి.చిన్నారెడ్డయ్య, మహల్, మేడికుర్తి, పాలెం పశువైద్యాధికారులు డాక్టర్ గిరినాథ్ రెడ్డి, డాక్టర్ కీర్తి, డాక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, సిబ్బంది కృష్ణవేణి, పవన్, అనిల్, నాయకులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** పశు గ్రాస వారోత్సవాలు కార్యక్రమానికి మదనపల్లె పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ నీరజ హాజరయ్యారు. పాడి రైతులకు పచ్చి గడ్డి ప్రాముఖ్యత, వివిధ పశు గ్రాస రకాలు, సబ్సిడీపై పశు గ్రాస విత్తనాల సరఫరా, పచ్చి గడ్డి సాగు ప్రోత్సాహానికి ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు శ్రీనివాసులు, వెంకట రమణ, పాడి రైతులు పాల్గొన్నారు.



తంబళ్లపల్లి: పశుగ్రాసంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నీరజ

అన్నదాత సుఖీభవ జాబితాను సరిచూసుకోండి



నిమ్మనపల్లె : మాట్లాడుతున్న ఎఒ మంజుల

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితాలో రైతులు తమ పేర్లను సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మంజుల పేర్కొన్నారు. బుధవారం రాచవేటివారిపల్లె, రెడ్డివారిపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడు రూపాయల ఆర్థిక సాయాన్ని త్వరలోనే అందించబోతోందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాను, అనర్హుల జాబితాను రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతులు తమ పేరును రైతు సేవా కేంద్రాల వద్ద లేదా వ్యవసాయ సిబ్బంది వద్ద పరిశీలించుకోవాలని అన్నారు. ఏదేని కారణాల వలన అనర్హుల జాబితాలో ఉన్న రైతులు తమ అభ్యంతరాలను ఈనెల 13వ తేదీ లోపల రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి సరిదిద్దుకోవాలన్నారు. రైతులు ఈ సందేశాన్ని గుర్తించి అర్హులైన రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, వ్యవసాయ సహాయకులు రెడ్డిబాబు, మణికంఠ, శ్రీకాంత్, కుమార్‌నాయక్, రెడ్డికుమారి, పశుసంవర్ధక శాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. **గాలివీడు :** ఖరీప్ సీజన్‌కు సంబంధించి రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా, వాతావరణ బీమా కింద ఐదు పంటలకు ముఖ్యంగా వేరుశెనగ, వరి, కంది, టమాటో, అరటికి పంటల బీమా చేసుకోవచ్చని ఎడిఎ జయరాణి తెలిపారు. అన్నదాత సుఖీభవ ఈనెల 13వ తేదీ వరకు కూడా సవరణలు చేసుకునే అవకాశం ఉంది కాబట్టి ప్రతి రైతు వారి ఆధార్‌తో రైతు సేవ కేంద్రానికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉందా లేదా అనేది సరిచూసుకోవచ్చని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తే సవరించే వీలుం టుందని అన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని అన్నారు. గాలివీడుకు సంబంధించి 288 రికార్డుల వరకు కూడా తహశీల్దార్ లాగిన్‌కు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఒ గౌతమి, ఎఇఒ మని, మహమ్మద్ అలీ, శివ లలిత పాల్గొన్నారు. **కలికిరి:** అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా ను తమ పరిధిలో ని రైతు సేవా కేంద్రాల్లోకి వెళ్లి పరిశీలించుకోవాలని వ్యవసాయ అధికారిని హేమలత రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన రైతులుకు అన్నదాత సుఖీభవ పథకం కింద మరికొద్ది రోజుల్లో వారి ఖాతాల్లోకి తొలి విడత నగదు జమ చేయబడుతుందని తెలిపారు. రైతులు తమ పేర్లను స్థానిక సచివాలయాన్ని సందర్శించి తెలుసుకోవచ్చని అన్నారు. ఈనెల 13వతేదీ వరకు మార్పులుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం అందుతుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



విద్యార్థులతో మాట్లాడుతన్న డిఎల్‌డిఒ అమరనాథరెడ్డి

మధ్యాహ్న భోజనం తనిఖీ

- మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని డిఎల్‌పిఒ ఆగ్రహం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఎందుకు పెట్టడం లేదని మండల ప్రత్యేకాధికారి, డిఎల్‌డిఒ అమరనాథరెడ్డి ఎస్‌టి బాలుర గురుకుల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వక్తం చేశారు. బుధవారం మండల అధికారులతో కలసి ఎస్‌టి బాలుర గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, తరగతి గదులు, వెసరాలను. పరిశీలించారు. పాఠశాలలో ఏడాదికేడాది విద్యార్థుల సంఖ్య తగ్గుతుండటంపై సిబ్బందిని ప్రశ్నించారు. తరగతుల వారీగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. భోజనం నాణ్యతగా పెడుతున్నారా? మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని విద్యార్థులను అడగ్గా భోజనం నాణ్యతగా పెట్టడం లేదని ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రంగనాయకులు అక్కడ లేకపోవడంతో ఫోన్ చేసి పిల్లలకు ఎందుకు భోజనం సరిగ్గా పెట్టడం లేదని ప్రశ్నించారు. వెంటనే పాఠశాలలో వంట గదితో పాటు స్టోర్ రూమును తనిఖీ చేయగా పలు విషయాలు వెలుగుచూశాయి. పాఠశాలలో ఉన్న రెండు ఆర్‌ఒ వాటర్ ప్లాంట్లు కొన్ని నెలలుగా పనిచేయడం లేదని, రెండు రోజుల నుంచి సన్నబియ్యంతో కాకుండా, లావు బియ్యంతో భోజనం వండుతున్నట్లు గుర్తించారు. కొన్ని రోజుల నుంచి కోడిగుడ్లు, పెరుగు ఇవ్వడం లేదని మొత్తంగా పిల్లలకు మెనూ ప్రకారం భోజనం పెట్టలేదనే విషయాన్ని తెలుసుకున్నారు. ఇక నుంచి విద్యార్థులకు మెనూ మేరకు సన్నబియ్యంతో వండిన నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. నిత్యం అధికారులు పాఠశాలను పర్యవేక్షిస్తూ తనిఖీలు నిర్వహిం చాలని ఎంఇఒకు సూచించారు. అంతకు ముందు ఆయన ప్రభుత్వాసుపత్రిలో సదరం క్యాంపును పరిశీలించారు. డిఎల్‌డిఒ వెంట ఎంపిడిఒ థామస్‌రాజు, ఎంఇఒ త్యాగరాజు, ఎపిఒ అంజినప్ప మండల సమాఖ్య ఆధ్యక్షురాలు రామలక్ష్మి పాల్గొన్నారు.



పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

సౌమ్యనాథుని సన్నిధిలో ప్రముఖులు

ప్రజాశక్తి-నందలూరు

ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాధ్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగేల సౌమిత్రి, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, గీతాల నరసింహా రెడ్డి, ఖలీమ్, నడివీధి సుధాకర్, సోమిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

దుకాణాల్లో పోలీసుల తనిఖీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి : విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్ర పేర్కొన్నారు. ఎస్‌పి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి సిఐ నేతృత్వంలో లక్కిరెడ్డిపల్లి పరిధిలోని పాఠశాలల సమీపంలోని చిన్నచిన్న దుకా ణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో పాఠశాలల పరి సర ప్రాంతాలలో చిన్నారులకు హాని కరమైన పదార్థాలు, తినుబండారాలు, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి, వారిపై చట్టపర మైన చర్యలు తీసుకొని జరిమానాలు విధించారు. పిల్లల భవిష్యత్తును కాపాడే దిశగా ఇలాంటి దుకాణాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు కూడా సహకరించి తమ ప్రాంతాలలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

డిప్యూటీ ఎంపిడిఒగా ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి-కలకడ : మండల కేంద్రమైన కలకడ డిప్యూటీ ఎంపిడిఒగా ఆర్.ప్రతాప్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపిడిఒ కార్యాలంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ ఎంపిడిఒగా పదోన్నతి పొందినట్టు తెలిపారు. బుధవారం డిప్యూటీ ఎంపిడిఒగా భానుప్రసాద్ సమక్షంలో బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేసి ప్రజలకు అందుబాటులో ఉండి ,ప్రజా సమస్యల పట్ల, ఉపాధి పట్ల, ఎనలేని కృషిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేసేలా చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతాపరెడ్డిని ఎంపిడిఒ, కార్యలయ సిబ్బంది, ఎపిఒ సుజాత, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, సచివా లయ సిబ్బంది, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

టిడిపి కార్యకర్తలకు న్యాయం జరగాలి

ప్రజాశక్తి-చిట్వేలి

తెలుగుదేశం కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాల్సిందేనని రైల్వే కోడూరు టిడిపి మాజీ ఇన్‌ఛార్జి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక చిట్వేలిలో రోడ్డు భవనాల శాఖ విశ్రాంత భవనంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్, రాష్ట్ర ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీ చైర్మన్ కెకె చౌదరి, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వరనాయుడు పాల్గొన్నారు. పార్టీ జెండాను సంవత్సరాల కొద్ది మోస్తూ పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టనష్టాలకు ఓర్చి ఎన్నో ఇబ్బందులు గురైన,ప్రస్తుతం పార్టీ అధికారంలో ఉన్న ఎలాంటి గుర్తింపు లేకపోవడంపై కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాల్లో ఎప్పటి నుంచో పాల్గొంటూ అందరిలో మంచితనాన్ని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వ్యక్తి అయినటువంటి టిడిపి మండల అధ్యక్షుడిగా కాకర్ల నాగార్జున నాయుడుని నియమించాలని కార్యకర్తలు పెద్దలు దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై వారు స్పందిస్తూ అందరి ఆమోదయోగ్యాన్ని నియోజకవర్గ పరిశీలకులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామానుజుల నాయుడు, కాకర్ల సుబ్బరాయుడు, దుగ్గిన ఈశ్వరయ్య, కట్టా లోకేష్, బుంగటవల రాజశేఖర్, న్యాయవాది బాలాజీ ,కొండ వెంకటేష్, జయప్రకాష్, అనంత యాదవ్, రమణ యాదవ్ ,చక్రవర్తుల వెంకటేష్ రాజు, మించల బాలకృష్ణ యాదవ్, వెంకటయ్య, శంకర యాదవ్, చేతిపట్టు పెంచల్ రెడ్డి ,శంకర్ రాజు పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న టిడిపి కార్యకర్తలు